ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా దేశం ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు.
2. దేశం స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తి చేసుకునే లోపు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
3. వేగంగా విస్తరిస్తున్న సాంకేతిక మార్పులు, మారుతున్న ఆధునిక యుద్ధ స్వభావాల కారణంగా ఆపరేషనల్ సన్నద్ధత కాపాడుకోవడం ఎంతో అవసరమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.
4. జమ్ము కశ్మీర్, అండమాన్ నికోబార్ దీవులు, లద్దాఖ్, ముజఫరాబాద్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

PREZ- EKLAVYA STUDENTS

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా దేశం ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశంలోని ప్రతి ప్రాంతం, సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థుల బృందాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రపతి... ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, వారిలోని బహుముఖ ప్రజ్ఞను మెరుగుపరుచుకోవడానికి కూడా అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. దేశంలో ప్రతిభకు

ఎటువంటి కొదవ లేదని, విద్యార్థులు తమ సామర్థ్యాన్ని గ్రహించడానికి సరైన అవకాశాలు, అనుకూలమైన వాతావరణం, సముచిత మార్గదర్శకత్వం అవసరమని అన్నారు. ఈ పాఠశాలల్లో బాలురు, బాలికలకు సమాన ప్రాతినిధ్యం లభించడం పట్ల రాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశం సాధిస్తున్న సమ్మిళిత అభివృద్ధికి నిదర్శనమని అభివర్ణించారు.

NSD

REV PM DIWALI MILAN

2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడానికి భారత్ ఒక గడువును నిర్దేశించుకుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన దీపావళి మిలన్ కార్యక్రమంలో మాట్లాడుతూ మోదీ... దేశం స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తి చేసుకునే లోపు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత కొన్ని సంవత్సరాలలో సాధించిన విజయాల గురించి ప్రస్తావిస్తూ మోదీ... చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయి భారత్ చరిత్ర సృష్టించిందని, కేవలం 12 ఏళ్లలో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా అవతరించిందని, సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 50 రెట్లకు పైగా పెంచుకుందని పేర్కొన్నారు. అలాగే 12 ఏళ్లలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను భారత్ నిర్మించిందని తెలిపారు.

(S/B PM MODI)

దేశంలోని UPI ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్‌గా అవతరించిందని మోదీ చెప్పారు. దేశ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు డ్రగ్స్ వ్యసనంపై అవగాహన పెంచాలని అన్నారు. సామాజిక సమస్యలకు, జాతీయ ఐక్యతను బలపరిచే అంశాలకు మీడియా తమ వేదికలపై తగిన స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

NSD

JOSHI- KVS INITIATIVES

కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు న్యూఢిల్లీలో కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కు చెందిన మూడు ముఖ్యమైన డిజిటల్ కార్యక్రమాలను ప్రారంభించారు. జాతీయ విద్యా విధానం-2020 లక్ష్యాలను సాధించడంలో, డిజిటల్ ఇండియా దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ కార్యక్రమాలు ఒక కీలకమైన ముందడుగు అని జోషి అన్నారు. అన్ని తరగతులు, ప్రాంతాల వారిగా ప్రతి కేంద్రీయ విద్యాలయంలో ఈ కార్యక్రమాలను విస్తరించాలని మంత్రి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాల విద్యా వ్యవస్థలోని విద్యార్థులందరికీ ప్రయోజనం చేకూర్చేలా ఈ కార్యక్రమాలను విస్తరించాలని మంత్రి సూచించారు. సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ డేటాను ఈ పోర్టల్‌లో చేర్చాలని కూడా జోషి ప్రతిపాదించారు.

NSD

CABINET

న్యూఢిల్లీలోని నార్త్, సౌత్ బ్లాక్ కాంప్లెక్స్ లో యుగే యుగీన్ భారత్ మ్యూజియం అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మ్యూజియంలో అత్యాధునిక సాంకేతికతలు, సందర్శకులను ఆకర్షించే అంశాలు ఉంటాయని మంత్రి వెల్లడించారు.

భాస్వరం, పొటాషియం ఎరువులకు సంబంధించి 2026-27 రబీ సీజన్‌కు గాను పోషకాధారిత సబ్సిడీ రేట్లను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని, ప్రధానమంత్రి ముద్ర యోజన కింద సూక్ష్మ పరిశ్రమల క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ కొనసాగింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

NSD

VISA CUTS

వీసా విధానాన్ని మరింత సరళీకృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా, ప్రధాన వీసా కేటగిరీలను 13 నుండి 9కి, ఉప-కేటగిరీలను 49 నుండి 23కి తగ్గించింది. విదేశీ పర్యాటకుల రాకను పెంచడం, వైద్య పర్యాటకాన్ని ప్రోత్సహించడం,

విదేశీ విద్యార్థుల రాకపోకలను సులభతరం చేయడమే ప్రధాన ఉద్దేశమని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే తరహాలో ప్రధాన వీసా కేటగిరీలను 22 నుండి 13కి, సబ్-కేటగిరీలను 63 నుండి 49కి తగ్గించిన విషయం తెలిసిందే.

NSD

RAJNATH- IAF CONFERENCE

వేగంగా విస్తరిస్తున్న సాంకేతిక మార్పులు, మారుతున్న ఆధునిక యుద్ధ స్వభావాల కారణంగా సాంప్రదాయ, నూతన ముప్పులను ఎదుర్కొనేందుకు ఆపరేషనల్ సన్నద్ధత కాపాడుకోవడం ఎంతో అవసరమని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన వాయుసేన కమాండర్ల సదస్సులో మాట్లాడుతూ మంత్రి.... నిఘా సామర్థ్యాలను మరింత బలోపేతం చేయడం, వివిధ వ్యవస్థల మధ్య సమన్వయాన్ని పెంచుకోవడం, సమస్యలు తలెత్తకముందే గుర్తించడం వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు. ఎటువంటి సవాలునైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా, సన్నద్ధంగా ఉండేలా నిఘా యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్, సైబర్, అంతరిక్ష రంగాలతో సహా అభివృద్ధి చెందుతున్న యుద్ధ రంగాల కోసం ప్రత్యేక సిద్ధాంతాలు, నిర్మాణాలను అభివృద్ధి చేయాలని ఆయన భారతీయ వాయుసేనను కోరారు.

NSD

ముచ్చింతల్

చిన్న జీయర్ స్వామి వారి 70వ జన్మదిన వేడుకల ఐదు రోజుల ఉత్సవాలు యతీంద్ర సప్తతి తో ఈరోజు ముగిశాయి. అభిషేకంలో ఉపయోగించిన వెయ్యొన్నొక్క కలశాలు అంతకుముందు రెండు తెలుగు రాష్ట్రాలలోని వేలాది గ్రామాలు, ఆలయాలు, ఇళ్లకు భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలోని కొన్ని ప్రధాన నగరాలకు తీసుకెళ్లారు. కోట్లాది మంది భక్తులు వాటిని తాకుతూ, శ్రీరాముడిపై తమ భక్తిభావాన్ని చాటారు. ఈ కలశాలు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, సౌదీ అరేబియా దేశాలలోని ప్రధాన నగరాలకు, పాకిస్తాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌కు

కూడా వెళ్లాయి. వేలాది మంది భక్తులు చివరి రోజు ఈ కార్యక్రమంలో పాల్గొని, సుదీర్ఘంగా సాగిన అభిషేకాన్ని తిలకించారు.

DESK

IMD - DAY WEATHER

జమ్ము కశ్మీర్, అండమాన్ నికోబార్ దీవులు, లద్దాఖ్, ముజఫరాబాద్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అండమాన్ నికోబార్ దీవులలో రాబోయే రెండు మూడు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. కేరళ, మాహె, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో కూడా ఈరోజు ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 16వ తేదీ వరకు అండమాన్ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని మత్స్యకారులను IMD హెచ్చరించింది.

NSD

PM-KARNATAKA GUJARAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుండి రెండు రోజుల పాటు కర్ణాటక, గుజరాత్‌లలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా రేపు ఉదయం ఎస్-వ్యాస సంస్థ ప్రధాన కార్యాలయమైన ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం తావరకెరె నుండి ఐఐఎం బెంగళూరు మెట్రో స్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించనున్నారు. బెంగళూరులో 15 వేల 600 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేస్తారు.

NSD

SANJIO EP-I 12.11.2026

PREZ- EKLAVYA STUDENTS

President Droupadi Murmu today said that the nation is moving forward to achieve the goal of Viksit Bharat by the year 2047. She said that development of every region of the country and every section of society is essential. The President stated this while addressing a group of meritorious students from Eklavya Model Residential Schools at Rashtrapati Bhavan. The President said that the Eklavya Model Residential Schools are not only providing quality education to tribal students but also offering them opportunities to hone their multifaceted talents. The President said that the country has no dearth of talent and that students need the right opportunities, a conducive environment and proper guidance to realize their potential. She expressed happiness over the equal representation of boys and girls in Eklavya Model Residential Schools, describing it as a testament to the country's progress towards inclusive development.

The President urged students to aim high and strive to realize their dreams with dedication, discipline, and self-confidence. She said that education should not only be a means to earn a livelihood for them rather, their goal should also be to create employment opportunities through their knowledge. She underlined that the country's inclusive development will gain further momentum when youth will become job creators.

<<<>>> SHIVANG/1736

BISHAL DP-I
12.11.26
REV PM DIWALI MILAN

Prime Minister Narendra Modi today said that India has set a deadline to make the country developed by 2047. Addressing Diwali Milan at BJP headquarters in Delhi, Mr Modi said everyone must work together to make India a developed nation before nation completes 100 years of independence. Speaking about the achievements in recent years, Mr Modi highlighted that India made history by landing near the Moon's south pole. He said India has become the world's second-largest mobile phone manufacturer and increased its solar generation capacity more than 50-fold in just 12 years. He further stated that India has built the world's third-largest startup ecosystem in 12 years.

(S/B PM MODI)

Mr Modi mentioned that the country's UPI has become the world's

largest real time payment system. He stressed that awareness about drug addiction must be raised so that nation's youth can get out of this. He urged media to give space to issues of social concern, and to issues that strengthen national unity on its platforms. He highlighted that in his Mann Ki Baat program, he constantly strives to give a platform to the country's achievements and the achievements of its people. He urged the country's media to work on stories about India's successes and help them reach more people.

Prime Minister also said that he has witnessed the long journey of media and media engagement, from press releases to Instagram reels. He said the festival of Diwali has just passed, and preparations for Chhath are now in their final stages. He extended his wishes to everyone for these festivals.

Anand/Ph/Suparna/1301 hrs

SANJIO EP-I 12.11.2026

JOSHI- KVS INITIATIVES

Union Education Minister Pralhad Joshi today launched three flagship digital initiatives of Kendriya Vidyalaya Sangathan (KVS) in New Delhi today. These include the AI-integrated Vidya Samiksha Kendra (VSK) with the 'Samiksha' AI Bot, KVS-Samvaad Parent Connect App and Web Portal and the KVS Alumni Connect Portal. Mr Joshi described the initiatives as a significant step towards realising the objectives of National Education Policy 2020 and advancing the vision of Digital India. He called for scaling up the initiative across every Kendriya Vidyalaya, covering all classes and locations. The Minister suggested that these initiatives should be extended beyond KVS to benefit students across the entire school education ecosystem, in collaboration with the Department of School Education and Literacy. Highlighting the importance of capacity-building of teachers, Mr Joshi proposed incorporating comprehensive teacher training data into the portal.

<<<>>> SHIVANG/ 1730

SANJIO EP-I 12.11.2026

RAJNATH- IAF CONFERENCE

Defence Minister Rajnath Singh has called upon the defence forces to strengthen and sustain both offensive and defensive dimensions of the element of surprise. He said that this is essential to maintain operational readiness against conventional and emerging threats arising from rapid technological advancements and the evolving nature of modern warfare. Speaking at the Air Force Commanders' Conference in New Delhi today, the Defence Minister emphasised the need to continue bolstering intelligence and surveillance capabilities, enhance integration among systems and identify potential threats before they unfold. Mr Singh stated that the country's intelligence and surveillance mechanisms must be further strengthened to ensure that the personnel remain alert, agile and equipped to respond effectively to any emerging challenge. He asserted that contemporary conflicts are extending beyond traditional battlefields into non-contact domains, with missiles, drones and advanced weapon systems playing a significant role.

Mr Singh called upon the Indian Air Force (IAF) to develop dedicated doctrines and architectures for emerging domains of warfare, including electronic, cyber and space. He emphasised that enhanced preparedness in these domains will strengthen the ability to address future challenges. The Defence Minister commended the IAF for effectively implementing its doctrines and operational methods during and after Operation Sindoor. He appreciated the professionalism, restraint and judgement demonstrated by the air warriors in successfully executing their assigned tasks. On the Second Tour of Duty for Agniveers, Mr Singh said that the decision was taken following feedback received from the Defence Forces, reiterating the government's commitment to incorporating the services' suggestions into policy decisions.

<<<>>> SHIVANG/ 1550

BISHAL DP-I
12.11.26

IMD - DAY WEATHER

India Meteorological Department (IMD) has issued an orange colour warning for heavy rainfall over Jammu and Kashmir, Andaman and Nicobar Islands, Ladakh and Muzaffarabad for the day. Met Department has also predicted thunderstorms accompanied with lightning and gusty winds over

Andaman and Nicobar Islands during the next twoto three days. Similar weather conditions are expected over Kerala, Mahe, TamilNadu, Puducherry and Karaikal for the day. IMD has advised fishermen to avoid venturing into the Andaman Sea till the 16th of this month.

Meanwhile, air quality in Delhi-NCR isin the Very Poor category. According to the Central Pollution Control Board,Delhi's Air Quality Index (AQI) was recorded at 330 as of 1 PM today.

<><>NITIKA/1315HRS

VISA CUTS

Government has rationalized the visa regime by reducing the number of main visa categories from 13 to 9 and the number of sub-categories from 49 to 23. Ministry of Home Affairs said that the move is aimed at boosting foreign tourist arrivals, enhance medical value travel and foreign student arrivals. The step follows the earlier rationalisation undertaken in October last year when the main visa categories were reduced from 22 to 13 and sub-categories from 63 to 49. The Ministry said that the required filed and column for all 23 categories and sub-categories of Visas have been reduced by 65 to 70 per cent. The Ministry said that to implement all changes made in Indian Visa Regime, it is updating the IT systems and by year-end visas will be granted as per new rationalization.

CABINET

Union Cabinet has approved the development of Yuge Yugeen Bharat Museum in the North and South Block complex in New Delhi. Briefing media after the Union Cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the museum will integrate contemporary museum practices, immersive technologies and visitor-centric interpretation.

(S/B - ASHWINI VAUSHNAW)

The Cabinet has also approved the Nutrient Based Subsidy rates for RABI Season, 2026-27 on Phosphatic and Potassic fertilizers. The tentative budgetary requirement for Rabi 2026-27 will be approximately 62 thousand 370 crore rupees. This is nearly 24 thousand 417 crore more than the budgetary requirement for Rabi 2025-26 season.